విలేకరులు కావలెను
పవర్ జాతీయ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను.
ఆసక్తి కలవారు, అనుభవం కలవారుసంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్‌లు, నియోజకవర్గాల వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాలవారీగా విలేకరులు కావలెను
సీనియర్లకు ప్రాధాన్యత, కొత్తవారికి అవకాశం ఉంటుంది
ఇంచార్జ : పొన్నం మహేష్‌గౌడ్
90004 88885

Dr.PRK

# పవర్

పోరాడితే పోయెదేమి లేదు బానిస సంకెళ్ళు తప్ప

రామకృష్ణ హాస్పిటల్స్
పక్షవాతం, డిస్క్ సమస్యలు,
నడుమునొప్పి
మెడ నొప్పులకు
పూర్తి చికిత్స కలదు.
నిరుపేదలకు ఉచిత వైద్యం
రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్
విజయ టాకీస్ దగ్గర, హనుమాన్ టెంపుల్ లైన్, హనుమకొండ
సెల్: 9849485100

సంపుటి : 01 సంచిక : 332 | గురువారం 3 సెప్టెంబర్ 2026 | పేజీలు : 4 | వెల : 4



# హైదరాబాద్‌లో డిఫెన్స్ ఎక్స్పో-2026

## రాజ్నాథ్ సింగ్‌ను ఆహ్వానించిన సీఎం రేవంత్ రెడ్డి

న్యూఢిల్లీ, పవర్ న్యూస్

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్--2026కు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. డిసెంబర్ 7 నుంచి 9వ తేదీ వరకు భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న ఈ సదస్సులో భాగంగా డిఫెన్స్ ఎక్స్‌పో--2026ను ఏర్పాటు చేస్తున్నామని, దానిని కేంద్ర మంత్రి ప్రారంభించాలని సీఎం కోరారు. ఢిల్లీలో పలువురు ఎంపీలతో కలిసి రాజ్‌నాథ్ సింగ్‌తో సమావేశమైన సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. డిఫెన్స్ ఎక్స్‌పోలో ఏరోస్పేస్, రక్షణ, అంతరిక్ష రంగాలపై ప్రత్యేక సదస్సులతో పాటు ప్రతిష్టాత్మక ఎయిర్‌షో, పారిశ్రామిక ప్రదర్శన, అత్యాధునిక రక్షణ వ్యవస్థల ప్రత్యక్ష ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా రక్షణ రంగ పరిశ్రమలు, స్టార్టప్‌లు, యువ శాస్త్రవేత్తలు పాల్గొనే ఈ కార్యక్రమానికి కేంద్ర రక్షణ శాఖ సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఎయిర్‌షోకు అవసరమైన అనుమతులు మంజూరు చేయడంతో పాటు భారత వైమానిక దళానికి చెందిన విమానాలు, సూర్యకిరణ్, సారంగ్ ఏరోబాటిక్ బృందాలు పాల్గొనేలా సహకరించాలని కోరారు. అలాగే సైన్యం, నౌకాదళం, వైమానిక దళాలకు చెందిన అత్యాధునిక రక్షణ వ్యవస్థలు, డీఆర్‌డీవో, హెచ్‌ఏఎల్, బీఈఎల్, బీడీఎల్ తదితర సంస్థల స్వదేశీ రక్షణ సాంకేతికతను ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విదేశీ రక్షణ ప్రతినిధులు, అంతర్జాతీయ రక్షణ సంస్థల ప్రతినిధులతో సమావేశాలకు కూడా కేంద్రం సహకరించాలని కోరారు. మరోవైపు . ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 750 ఎకరాల భూమిని సేకరించిందని, రక్షణ శాఖ కోరిన మేరకు మరో 750 ఎకరాలు సేకరించి మొత్తం 1,500 ఎకరాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని సీఎం వివరించారు. మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర మండలంలో డీఆర్‌డీఎల్ ఆధ్వర్యంలో చేపట్టనున్న ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు 416.18 ఎకరాల భూమిని కేటాయించేందుకు ప్రభుత్వం అంగీకరించిందని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర శక్తి శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్, డాక్టర్ మల్లు రవి, జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్, పోరిక బలరాం నాయక్, ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు తదితరులు పాల్గొన్నారు.



# వైఎస్సార్ వర్ధంతి సభలో ఘనంగా నివాళులర్పించిన డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ

(హనుమకొండ -- పవర్):

మహానేత, దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి వర్ధంతి సందర్భాన్ని పురస్కరించుకుని హనుమకొండలోని డీసీసీ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి గారి అధ్యక్షతన నివాళి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రామకృష్ణ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ పాల్గొని వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రాజశేఖర రెడ్డి గారు రైతులు, పేదల పక్షపాతి అని, ఆయన పాలనలోనే సంక్షేమానికి నిజమైన అర్థం లభించిందన్నారు. ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్మెంట్, పావలా వడ్డీ వంటి విప్లవాత్మక పథకాల ద్వారా ప్రతి ఇంటా వెలుగులు నింపిన మహానాయకుడు వైఎస్సార్ అని కొనియాడారు. వైఎస్సార్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయాయని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, డీసీసీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని ఆయన చేసిన అమూల్యమైన ప్రజాసేవలను స్మరించుకున్నారు.

– పవర్ దినపత్రిక డిస్ట్రిక్ట్ స్టాఫ్ రిపోర్టర్, ఇర్సడ్ల వంశీకృష్ణ



# వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలన ప్రజా రంజకం..

- ఆర్థిక లోటు ఉన్నా సంక్షేమం ఆపలేదు: పొంగులేటి
- వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- సామాన్యుల కష్టాలు తీర్చేందుకు నిరంతరం కృషి చేశామన్న పొంగులేటి
- రైతు సంక్షేమానికి రూ.1.76 లక్షల కోట్లు ఖర్చు చేశామని వెల్లడి

2

# జాతీయ జలభద్రతకు ఏకీకృత కార్యాచరణ

## నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



న్యూఢిల్లీ, పవర్ న్యూస్

దేశవ్యాప్తంగా చేపట్టే ప్రతి జల సంరక్షణ పనిని ఒకే సమగ్ర ప్రణాళిక పరిధిలోకి తీసుకురావాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అభిప్రాయపడ్డారు. కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలో నిర్వహించిన జల్ సంచయ్.. జన్ భాగీదారీ సదస్సులో ఆయన ప్రసంగించారు. నీటి సంరక్షణను కేవలం ఇంజినీరింగ్ కార్యక్రమంగా కాకుండా, ప్రజా ఉద్యమంగా మార్చాలని పిలుపునిచ్చారు. తాగునీరు, వ్యవసాయ స్థిరత్వం, గ్రామీణ జీవనోపా?ధి, పర్యావరణ పరిరక్షణకు జలభద్రతే అత్యంత కీలకమని పేర్కొన్నారు. వాన నీటి సంరక్షణకు ప్రతి ఇంట్లో సదుపాయం, ప్రతి గ్రామానికీ విశ్వసనీయమైన సామూహిక జలవనరు ఉండాలని సూచించారు. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన వివిధ పథకాలతోపాటు కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎ?సఆర్) నిధుల ద్వారా జలసంరక్షణ పనులు జరుగుతున్నాయని.. వీటి మధ్య సరైన సమన్వయం లేకపోతే ఆశించిన ఫలితాలు పొందలేమన్నారు. ప్రతి జలసంరక్షణ ఆస్తిని (చెక్‌డ్యామ్‌లు, చెరువులు తదితర) జియో ట్యాగింగ్ చేసి, ప్రత్యేక గుర్తింపు సంఖ్య కేటాయించాలని ప్రతిపాదించారు.

# నేపాల్ వరదల్లో కైలాస యాత్రికులు గల్లంతు..

- ఆచూకీ కోసం ఎదురుచూస్తున్న తెలుగు కుటుంబాలు
- నేపాల్ వరదల్లో పలువురు కైలాస యాత్రికులు గల్లంతు
- లభ్యం కాని హైదరాబాద్‌కు చెందిన ఎన్నారై కుటుంబం
- మరో యాత్రికుడు ధన్‌పాల్ రెడ్డి కోసం కుటుంబ సభ్యుల ఎదురుచూపు
- గల్లంతైన వారిలో ఏపీకి చెందిన ఎన్నారై కూడా ఉన్నట్లు సమాచారం
- సమాచారం అందక ఆందోళనలో పలు తెలుగు కుటుంబాలు



# ఆనంద్ సాయి కొడుకు కేసులో బిగ్ ట్విస్ట్..

హిట్ అండ్ రన్ కేసులో సందీప్ అరెస్ట్
ఒకరి మృతికి కారణమైన కేసులో నిందితుడికి బెయిల్ మంజూరు



వివరాలు 2 లో..

# ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ

(హన్మకొండ -- పవర్):

పరకాల శాసనసభ్యులు (ఎమ్మెల్యే) రేవూరి ప్రకాష్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రామకృష్ణ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిని నేరుగా కలిసి ప్రత్యేకంగా తయారు చేయించిన జన్మదిన శుభాకాంక్షల ఫోటో ఫ్రేమ్‌ను జ్ఞాపికగా బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజక వర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి నిరంతరం శ్రమిస్తున్న నాయకుడు రేవూరి ప్రకాష్ రెడ్డి అని కొనియాడారు. భగవంతుడు ఆయనకు పరిపూర్ణ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు ప్రసాదించాలని, నియోజకవర్గ ప్రజలకు మరిన్ని సేవలందిస్తూ ప్రజాసేవలో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

– పవర్ దినపత్రిక డిస్ట్రిక్ట్ స్టాఫ్ రిపోర్టర్, ఇర్సడ్ల వంశీకృష్ణ



## వివాహ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించిన శ్రీమతి నాయిని నీలిమ రెడ్డి





(హనుమకొండ -- పవర్):

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారి సతీమణి శ్రీమతి నాయిని నీలిమ రెడ్డి గారు నియోజకవర్గ పరిధిలో నిర్వహించిన పలు వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ములుగు రోడ్డులోని ఎస్‌కే క్రౌన్ కన్వెన్షన్‌లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ బాబా షర్ఫోద్దీన్ గారి కుమారుడు ఫిర్దోస్ హుస్సేన్ వివాహ రిసెప్షన్ వేడుకకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బాలాజీ కన్వెన్షన్‌లో జరిగిన చిదర అంజనీదేవి-రవి చందర్ గార్ల బావగారి కుమారుడి రిసెప్షన్ వేడుకలో పాల్గొని నూతన జోడీని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

– పవర్ దినపత్రిక డిస్ట్రిక్ట్ స్టాఫ్ రిపోర్టర్, ఇర్సడ్ల వంశీకృష్ణ

## వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలన ప్రజా రంజకం..

హైదరాబాద్, పవర్ న్యూస్

తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనను పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... తమ ప్రజా పాలనలో సామాన్యుల కష్టాలను తీర్చడానికే నిరంతరం కృషి చేశామని అన్నారు. రాష్ట్రంలో తీవ్ర ఆర్థిక సంక్షోభం, గత ప్రభుత్వ అప్పుల భారం ఉన్నప్పటికీ, ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని ఆపకుండా ప్రజల అవసరాలకు అనుగుణంగా పాలన కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలపై మంత్రి పొంగులేటి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గతంలో కేసీఆర్ 'వరి వేస్తే ఉరే' అన్నారని, కానీ తమ ప్రభుత్వం రాగానే వరి సాగుకు మద్దతుగా రూ.500 బోనస్ అందిస్తూ, వరి ఉత్పత్తిలో తెలంగాణను దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిపామని గుర్తుచేశారు. రైతు సంక్షేమానికై ఇప్పటికే రూ.1.76 లక్షల కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో గ్రూప్-1 ప్రశ్నాపత్రాలను అమ్ముకున్నారని ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రూ.8.21 లక్షల కోట్లకు పైగా అప్పులు, నిలిచిపోయిన బకాయిలు, సర్పంచ్‌ల బకాయిలతో పాటు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ నిధులను కూడా తమ ప్రభుత్వమే చెల్లిస్తోందని పేర్కొన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో పేదలకు రేషన్ కార్డులు కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలోనే కొత్తగా 15 లక్షల రేషన్ కార్డులు మంజూరు చేసిందని తెలిపారు. అతి త్వరలోనే మరో 3 లక్షల మందికి కొత్తగా వితంతు, వృద్ధాప్య పింఛన్లు అందజేయబోతున్నామని ప్రకటించారు. కేటీఆర్ హద్దులు మీరి, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఉద్దేశించి సంస్కారహీనంగా మాట్లాడితే ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ క్షమించరని హెచ్చరించారు. బీఆర్ఎస్ నేతలు ధరణి పేరుతో కొల్లగొట్టిన భూములు, ఆస్తులపై విచారణ జరుగుతోందని, 22ఏ భూములపై అసెంబ్లీలో చర్చకు రావాలని సవాల్ విసిరారు. నిజమైన ప్రతిపక్ష హోదాకు కేసీఆర్ పూర్తిగా అనర్హుడని విమర్శించారు.

## ఆనంద్ సాయి కొడుకు కేసులో బిగ్ ట్విస్ట్.. బెయిల్ వచ్చాక గంజాయి వీడియో కలకలం!

హైదరాబాద్, పవర్ న్యూస్

ప్రముఖ సినీ ఆర్ట్ డైరెక్టర్ ఆనంద్ సాయి కుమారుడు సందీప్ హిట్ అండ్ రన్ కేసు అనూహ్య మలుపు తిరిగింది. ఒకరి మృతికి కారణమైన ఈ కేసులో నిందితుడిగా ఉన్న సందీప్‌కు బెయిల్ లభించిన కొన్ని గంటల్లోనే, అతడు గంజాయి తాగుతున్నట్టుగా ఉన్న ఒక వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడం సంచలనం సృష్టిస్తోంది. ఈ కొత్త పరిణామంతో పోలీసులు దర్యాప్తును మరో కోణంలో వేగవంతం చేశారు. ఈ నెల 1న రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వేగంగా కారు నడిపి ఒకరి మరణానికి సందీప్ కారణమయ్యాడని పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రమాదం జరిగిన తర్వాత కారు ఆపకుండా వెళ్లిపోవడంతో (హిట్ అండ్ రన్) అతడిపై పలు సెక్షన్లతో పాటు మోటార్ వెహికల్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. అయితే, ప్రమాద సమయంలో సందీప్ మద్యం తాగలేదని, యూరిన్ డ్రగ్స్ స్క్రీనింగ్‌లో కూడా నెగటివ్ అని తేలడంతో ప్రాథమికంగా ఊరట లభించింది. ఈ క్రమంలోనే మంగళవారం రాత్రి 11 గంటల సమయంలో పోలీసులు సందీప్‌ను న్యాయమూర్తి ఎదుట హాజరుపరచగా, అతడికి బెయిల్ మంజూరైంది. అయితే, సందీప్ గంజాయి పీలుస్తున్నట్లు ఉన్న ఒక పాత వీడియో బుధవారం సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టింది. ఈ వీడియో తమ దృష్టికి వచ్చిందని, దానిపై కూడా విచారణ జరుపుతున్నామని రాయదుర్గం ఇన్‌స్పెక్టర్ భూపతి తెలిపారు.

ఈ వీడియో నేపథ్యంలో సందీప్ రక్త నమూనాలను సేకరించి, ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీకి పంపినట్లు ఆయన వెల్లడించారు. ఈ అధునాతన పరీక్ష ద్వారా కొన్ని నెలల క్రితం మాదకద్రవ్యాలు తీసుకున్నా కూడా కచ్చితంగా గుర్తించవచ్చని ఇన్‌స్పెక్టర్ వివరించారు. వీడియో పాతదే అయినప్పటికీ, డ్రగ్స్ వినియోగానికి సంబంధించిన ఆరోపణలపై లోతుగా దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు స్పష్టం చేశారు.

## నేపాల్ వరదల్లో కైలాస యాత్రికులు గల్లంతు..

న్యూఢిల్లీ, పవర్ న్యూస్

కైలాస మానస సరోవర యాత్రకు వెళ్లిన పలువురు తెలుగు యాత్రికులు నేపాల్‌లో సంభవించిన ఆకస్మిక వరదల్లో గల్లంతయ్యారు. వీరిలో ప్రవాస భారతీయులు కూడా ఉండటంతో వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఆగస్టు 26న ఈ విపత్తు సంభవించినప్పటి నుంచి వారి గురించి ఎలాంటి సమాచారం లభించకపోవడంతో బంధువులు కన్నీరుమున్నీరవుతున్నారు. క్షేత్రస్థాయిలో సహాయక చర్యలు కొనసాగుతున్నప్పటికీ, సమాచారం చేరడంలో జాప్యం జరుగుతుండటంతో బాధితుల కుటుంబాలు ఆశతో ఎదురుచూస్తున్నాయి.

హైదరాబాద్‌కు చెందిన ఎన్నారై శ్రీధర్ అవ్వారి, ఆయన భార్య దీప్తి, 14 ఏళ్ల కుమారుడు అభినవ్ ఆగస్టు 13న ఈశా ఫౌండేషన్ బృందంతో కలిసి యాత్రకు వెళ్లారు. ఆగస్టు 26 నుంచి వారి ఫోన్లు స్విచ్ ఆఫ్ రావడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు ఈశా ఫౌండేషన్‌ను సంప్రదించారు. యాత్ర ముగించుకుని తిరిగి వస్తున్న క్రమంలో, నేపాల్-చైనా సరిహద్దులోని ఇమ్మిగ్రేషన్ కేంద్రం వద్ద వారు వరదల్లో చిక్కుకున్నట్లు ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారని దీప్తి సోదరుడి భార్య ప్రియాంక రాపాక వివరించారు. మణికొండకు చెందిన 38 ఏళ్ల ధన్‌పాల్ రెడ్డి ఆచూకీ కూడా ఇంకా లభ్యం కాలేదు. పుణే నుంచి వెళ్లిన 66 మంది యాత్రికుల బృందంలో తెలంగాణకు చెందిన వ్యక్తి ఈయన ఒక్కరే. వరదలు సంభవించిన రోజున నేపాల్ ఇమ్మిగ్రేషన్ సెంటర్ నుంచి ఆయన చివరిసారిగా కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ఆయన ఆచూకీ కోసం బాధితులు సైబరాబాద్ పోలీసులను ఆశ్రయించారు. చేతులు, భుజాలపై ఉన్న శివుడి టాటూల ద్వారా తన భర్తను గుర్తించవచ్చని ఆయన భార్య సుప్రియ పేర్కొన్నారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ బాధితుని కుటుంబ సభ్యులతో మాట్లాడి, తగిన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లాకు చెందిన, ప్రస్తుతం ఖతార్‌లో నివసిస్తున్న ఎన్నారై చొప్పరపు రమేశ్‌బాబు సైతం ఇదే యాత్రకు వెళ్లి గల్లంతయ్యారు. మరోవైపు, ఇదే మార్గంలో యాత్రకు వెళ్లిన హైదరాబాద్‌కు చెందిన రాజేశ్వరి అనే మహిళ, ఈ విపత్తు సంభవించడానికి నాలుగు రోజుల ముందే సురక్షితంగా తిరిగి రావడం గమనార్హం.

## కల్యాణ లక్ష్మి దరఖాస్తులు వేగంగా పరిష్కరించండి

హైదరాబాద్, సెప్టెంబరు 2

కల్యాణ లక్ష్మి పథకానికి సంబంధించి హైకోర్టు స్టే ఎత్తివేసిన నేపథ్యంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులకు కీలక ఆదేశాలు ఇచ్చారు. పెండింగ్‌లో ఉన్న కల్యాణ లక్ష్మి దరఖాస్తులను వేగంగా పరిష్కరించి అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక సాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బీసీ సంక్షేమ శాఖ ఉన్నతాధికారులతో మంత్రి బుధవారం సమీక్ష నిర్వహించారు. 2023-26 మధ్య వచ్చిన కల్యాణ లక్ష్మి దరఖాస్తులు, క్లియర్ చేసిన చెక్కులు, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల వివరాలను తెలుసుకున్నారు. అలాగే, మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న కుట్టు మిషన్ల పథకం దరఖాస్తులు, ప్రొక్యూర్‌మెంట్, టెండర్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. కుట్టు మిషన్ల కోసం ఇప్పటివరకు వివిధ జిల్లాల నుంచి 1,80,170 దరఖాస్తులు వచ్చాయని, దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ సెప్టెంబరు 15 వరకు కొనసాగుతుందని అధికారులు మంత్రికి వివరించారు. ఇందుకు స్పందించిన మంత్రి వెయ్యి కంటే తక్కువ దరఖాస్తులు వచ్చిన నియోజకవర్గాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.



# వైఎస్సార్ పాలన తెలుగు రాష్ట్రాల చరిత్రలో సంక్షేమ స్వర్ణయుగం

**- మంత్రి సీతక్క.**

**- వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన మంత్రి.**

**- ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్, ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాలు నేటికీ ప్రజల గుండెల్లో ఉన్నాయని వెల్లడి.**

**ములుగు,పవర్ ప్రతినిధి:**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలన తెలుగు రాష్ట్రాల చరిత్రలోనే 'సంక్షేమ స్వర్ణయుగం'గా నిలిచిపోయిందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి ధనసరి అనసూయ (సీతక్క) పేర్కొన్నారు. బుధవారం ములుగు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి మంత్రి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, 2004 నుండి 2009 వరకు వైఎస్సార్ సాగించిన సంక్షేమ పాలన, పేదరిక నిర్మూలనే ధ్యేయంగా ప్రవేశపెట్టిన విప్లవాత్మక పథకాలు కోట్ల మంది జీవితాల్లో వెలుగులు నింపాయన్నారు. పేదల ప్రాణాలను కాపాడిన ఆరోగ్యశ్రీ, రైతులకు అండగా నిలిచిన ఉచిత విద్యుత్, రుణమాఫీ, బడుగు బలహీన వర్గాల విద్యార్థుల ఉన్నత చదువులకు దన్నుగా నిలిచిన ఫీజు రీయింబర్స్ మెంట్, 108 మరియు 104 అత్యవసర సేవలు, ఇందిరమ్మ ఇళ్లు, మహిళా సాధికారతకు బాటలు వేసిన పావలా వడ్డీ



రుణాలు, రూ. 2 లకే కిలో బియ్యం, ఆసరాగా నిలిచిన వృద్ధాప్య పింఛన్లు వంటి సంక్షేమ ఫలాలు వైఎస్సార్ పాలనకు నిదర్శనమన్నారు. వైఎస్సార్ భౌతికంగా మనకు దూరమైనా, ఆయన ప్రవేశపెట్టిన చారిత్రాత్మక పథకాలు నేటికీ తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మల్లాడి రాంరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, పంచాయతీ రాజ్ స్టేట్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి, పలువురు ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర, జిల్లా స్థాయి సీనియర్ నాయకులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, యూత్ మరియు మహిళా విభాగాల ప్రతినిధులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# డిజిటల్ క్రాప్ సర్వే వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి.**

**ఐనవోలు మండలం పంథిని గ్రామ పరిధిలోని చింతకుంట లో చేపట్టిన డిజిటల్ క్రాప్ సర్వే ను పరిశీలించిన కలెక్టర్.**

**హన్మకొండ జిల్లా,పవర్:**

రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలను డిజిటల్ క్రాప్ సర్వే యాప్ లో పకడ్బందీగా నమోదు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం పంథిని గ్రామ పరిధిలోని చింతకుంట లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన డిజిటల్ క్రాప్ సర్వే జరుగుతున్న తీరును కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్వే నంబర్ల వారీగా వివరాల నమోదు, సాంకేతిక వ్యవస్థ పనితీరు, జియో మ్యాపింగ్, పంటల ఫోటోల నమోదు, తదితర అంశాలను పరిశీలించడంతో పాటు స్థానిక రైతులతో కలెక్టర్ మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. డిజిటల్ క్రాప్ సర్వే వివరాలను జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ చంద్ర కలెక్టర్ కు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. డిజిటల్ క్రాప్ సర్వేలో భాగంగా ప్రతి రైతుకు సంబంధించిన సర్వే నంబర్‌లో సాగు చేస్తున్న పంట రకం,



సాగు విస్తీర్ణం తదితర వివరాలను డిజిటల్ యాప్ లో నమోదు చేయాలన్నారు. డిజిటల్ క్రాప్ సర్వేలో నమోదయ్యే సమాచారం భవిష్యత్తులో వివిధ వ్యవసాయ సేవలకు కీలక ఆధారంగా మారే అవకాశం ఉన్నందున, ఎలాంటి తప్పులు లేకుండా సర్వేను పూర్తి చేయాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి ఏడీఏ రాజ్‌కుమార్, వ్యవసాయ అధికారి సునీల్‌తో పాటు ఇతర అధికారులు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ దుష్ట పాలనకు ప్రజలు చరమగీతం పాడారు

**ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**

**హనుమకొండ డీసీసీ భవన్‌లో కాంగ్రెస్ నాయకుల మీడియా సమావేశం**

**కేసీఆర్ మాయమాటలతో ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని ధ్వజం**



**(హనుమకొండ -- పవర్):**

గత 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో రాష్ట్ర ప్రజలకు ఒరిగిందేమీ లేదని, మాయమాటలతో అధికారంలోకి వచ్చి ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బుధవారం హనుమకొండలోని డీసీసీ భవనంలో నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో వరంగల్ ఎంపీ శ్రీమతి కడియం కావ్య, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, హనుమకొండ డీసీసీ అధ్యక్షుడు ఇనుగాల వెంకటరామిరెడ్డి, వరంగల్ డీసీసీ అధ్యక్షుడు ఎం.డి. ఆయుబ్‌లతో కలిసి ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడారు.

బిఆర్ఎస్ నాయకులు రాష్ట్రాన్ని సర్వం దోచుకుతిని, దొంగే ఎదుటివాడిని దొంగ అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని, వారి వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే ముందు తమకు ప్రజలు ఇచ్చిన అవకాశాల్లో ఎన్ని వాగ్దానాలు నెరవేర్చారో ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి మాట్లాడిన ప్రధాన అంశాలు:

సెంటిమెంట్ రాజకీయాలు ఒ హామీల వైఫల్యం: కేసీఆర్ ఉద్యమ సమయం నుంచి 2023 వరకు ప్రజలను మభ్యపెడుతూ, ప్రశ్నించే గొంతులను తొక్కేశారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో సెంటిమెంట్ రాజకీయాలు చేయడం మానుకోవాలని, దళితులకు మూడెకరాల భూమి, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, నిరుద్యోగ భృతి, కేజీ టూ పీజీ ఉచిత విద్య ఏమయ్యాయని ప్రశ్నించారు.

రైతులపై అణచివేత: ఖమ్మంలో హక్కుల కోసం పోరాడిన రైతులకు బేడీలు వేసిన కఠిన చరిత్ర బిఆర్ఎస్‌దేనని మండిపడ్డారు.

రేషన్ కార్డుల గణాంకాలు: గత ప్రభుత్వం 2.83 లక్షల రేషన్ కార్డులను తొలగించి నిర్లక్ష్యం చేయగా, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 15.46 లక్షల నూతన రేషన్ కార్డులు జారీ చేసి, మొత్తంగా 1 కోటి 6 లక్షల కార్డులను ప్రజలకు అందుబాటులోకి తెచ్చిందని వివరించారు.

సంక్షేమమే ధ్యేయం: మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500లకే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇళ్లు, ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 5 లక్షల నుండి రూ. 10 లక్షలకు పెంపు వంటి అనేక పథకాలతో పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**- పవర్ దినపత్రిక డిస్ట్రిక్ట్ స్టాఫ్ రిపోర్టర్, ఇర్సడ్ల వంశీకృష్ణ**



# కోయగూడెంలో పీపుల్స్ చిల్డ్రన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పాఠశాల ప్రారంభించిన మంత్రి సీతక్క

**ములుగు జిల్లా, పవర్:**



నాడు గోవిందరావుపేట మండలం కోయగూడెంలో పీపుల్స్ చిల్డ్రన్ స్వచ్ఛంద సంస్థ వారు ఏర్పాటు చేసిన పాఠశాలను రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క గారు మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో పేద విద్యార్థుల కోసం పీపుల్స్ చిల్డ్రన్ స్వచ్ఛంద సంస్థ వారు చేస్తున్న సేవలను మంత్రి సీతక్క గారు అభినందించారు వారు పాఠశాలను ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని వారు ఇలాంటి మంచి కార్యక్రమాలు మరెన్నో చేసి మంచి గుర్తింపు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌కు బిగ్ షాక్

**కాంగ్రెస్‌లో చేరిన పులిగిల్ల సర్పంచ్ ఇనుగాల పద్మ ఐలయ్య**

**ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్న సర్పంచ్, పలువురు వార్డు సభ్యులు**

**ప్రజా సంక్షేమ పాలనకు ఆకర్షితులై చేరినట్లు వెల్లడి**



**(నడికూడ -- పవర్):**

హనుమకొండ జిల్లా నడికూడ మండలంలో బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. పులిగిల్ల గ్రామ సర్పంచ్ శ్రీమతి ఇనుగాల పద్మ ఐలయ్య గులాబీ పార్టీకి గుడ్ బై చెప్పి, పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సర్పంచ్ పద్మ ఐలయ్యతో పాటు వారి అనుచరులకు ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ప్రజా సంక్షేమ పాలన, నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. ఎమ్మెల్యే రేవూరి నాయకత్వంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారం, పులిగిల్ల గ్రామాభివృద్ధి కోసం సమన్వయంతో ముందుకు సాగుతామని స్పష్టం చేశారు.

## భారీగా కాంగ్రెస్‌లోకి చేరికలు:

సర్పంచ్‌తో పాటు బీఆర్ఎస్ పార్టీ నుండి వార్డు మెంబర్ ఇనుగాల సువార్త-శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యులు గజ్జి కైలాసం, కాంతమ్మ, పాలకుర్తి సురేష్, ఇనుగాల సుదర్శన్, బొల్లె రవీందర్, ఇనుగాల కుమార్ సహా దాదాపు 20 మంది ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

?ఈ కార్యక్రమంలో నడికూడ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పర్నేం మల్లా రెడ్డి, జిల్లా కార్యదర్శి బచ్చుటి మోహన్ రావు, గ్రామ కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

?-- పవర్ దినపత్రిక డిస్ట్రిక్ట్ స్టాఫ్ రిపోర్టర్, ఇర్సడ్ల వంశీకృష్ణ

# ఆత్మకూరు నూతన సీఐగా ‘బాబు లాల్’ బాధ్యతల స్వీకరణ



**(ఆత్మకూర్ -- పవర్):** ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ నూతన సీఐ (స్టేషన్ హౌస్ ఆఫీసర్)గా ‘బాబు లాల్’ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన 2009 బ్యాచ్‌కు చెందిన పోలీస్ అధికారి. గతంలో గీసుకొండ, వరంగల్ ట్రాఫిక్ మరియు టాస్క్‌ఫోర్స్ విభాగాలలో ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహించి, సమర్థవంతమైన అధికారిగా మంచి గుర్తింపు పొందారు. బదిలీపై ఆత్మకూర్ పీఎస్‌కు వచ్చిన ఆయన బుధవారం అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతన ఇన్‌స్పెక్టర్ బాబు లాల్ మాట్లాడుతూ.. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, నేరాల నియంత్రణకు చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. స్టేషన్ పరిధిలోని ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా వచ్చి తనను సంప్రదించవచ్చని సూచించారు. కాగా, గతంలో ఆత్మకూరు సీఐగా బాధ్యతలు నిర్వహించిన సంతోష్ కుమార్ బదిలీపై పర్వతగిరి పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు.

**– పవర్ దినపత్రిక డిస్ట్రిక్ట్ స్టాఫ్ రిపోర్టర్, ఇర్సడ్ల వంశీకృష్ణ**

# గూడెప్పాడ్‌లో అంగరంగ వైభవంగా పోచమ్మ బోనాల ఉత్సవాలు





**(గూడెప్పాడ్ -- పవర్):** గూడెప్పాడ్ గ్రామంలో పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలు అంగరంగ వైభవంగా, అత్యంత భక్తిశ్రద్ధల నడుమ నిర్వహిం చారు. ఊరుమ్మడి పండుగను పురస్కరించుకుని గ్రామంలోని ప్రతి ఇల్లూ ఆధ్యాత్మిక శోభతో విలసిల్లింది. ఉదయం నుంచే భక్తులు, ముఖ్యంగా మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి, పసుపు-కుంకుమలతో అలంకరించిన బోనాలను శిరస్సుపై ధరించి ఊరేగింపుగా పోచమ్మ ఆలయానికి చేరుకు న్నారు.?ఆలయం వద్ద అమ్మవారికి నైవేద్యాలు సమ ర్పించి, తమ కుటుంబాలను, పాడిపంటలను చల్లగా చూడాలని, గ్రామ ప్రజలందరికీ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని మొక్కులు చెల్లించుకున్నారు. డప్పు చప్పుళ్లు, శివసత్తుల పూనకాలు, మంగళహారతుల నడుమ బోనాల ఊరేగింపు కోలాహలంగా సాగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.

**– పవర్ దినపత్రిక డిస్ట్రిక్ట్ స్టాఫ్ రిపోర్టర్, ఇర్సడ్ల వంశీకృష్ణ**

## తారాపల్లి జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్, ల్యాప్‌టాప్‌ల పంపిణీ.. ప్రారంభించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి



**మడికొండ (వరంగల్):** బాలవికాస స్వచ్ఛంద సంస్థ సౌజన్యంతో వరంగల్ జిల్లా పరిధిలోని తారాపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (గ్రాంట్)కు కంప్యూటర్ ల్యాబు, ల్యాప్‌టాప్‌లను మంజూరు చేశారు. 45వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కర్ర హరీష్ రెడ్డి ప్రత్యేక చొరవ, ఆధ్వర్యంలో ఈ ల్యాప్‌టాప్‌లను ఇప్పించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు (ఎమ్మెల్యే) కే.ఆర్. నాగరాజు, హనుమకొండ డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు రిబ్బన్ కట్ చేసి కంప్యూటర్ ల్యాబును అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి డిజిటల్ విద్యను అందించేందుకు బాలవికాస సంస్థ మరియు స్థానిక నాయకులు చేసిన కృషి అభినందనీయమన్నారు. విద్యార్థులు ఈ ఆధునిక సాంకేతికతను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బాలవికాస ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సింగారెడ్డి శౌరి రెడ్డి, 45వ డివిజన్ అధ్యక్షులు కర్ర హరీష్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, బాలవికాస ప్రతినిధులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**– పవర్ దినపత్రిక డిస్ట్రిక్ట్ స్టాఫ్ రిపోర్టర్, ఇర్సడ్ల వంశీకృష్ణ**

# కలిసి పనిచేస్తే 2029లో రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయం : ఎమ్మెల్యే కడియం శ్రీహరి

### లింగాల ఘన్‌పూర్‌లో కాంగ్రెస్ పార్టీ మండల విస్తృత స్థాయి సమావేశం

### బిఆర్ఎస్, బీజేపీ విష ప్రచారాలను తిప్పికొట్టాలని పిలుపు



**(స్టేషన్ ఘన్‌పూర్ -- పవర్):** కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని, గ్రామీణ స్థాయి నుండి దేశ స్థాయి వరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి పనిచేస్తే 2029లో రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ధీమా వ్యక్తం చేశారు.?జనగామ జిల్లా లింగాల ఘన్‌పూర్ మండల కేంద్రంలోని దీప్తి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన లింగాల ఘన్‌పూర్ మండల, గ్రామ, అనుబంధ కమిటీల పరిచయ కార్యక్రమం మరియు మండల విస్తృత స్థాయి సమావేశానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సభను ఉద్దేశించి ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ పాయింట్ల వారీగా పలు కీలక వ్యాఖ్యలు చేశారు:విష ప్రచారాలపై తిరుగుబాటు: ఆక్రోశంతో, అహంకారంతో బిఆర్ఎస్, బీజేపీ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై చేస్తున్న విష ప్రచారాలను కార్యకర్తలు గట్టిగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్, బీజేపీల వైఫల్యాలు: బిఆర్ఎస్ నాయకులకు సిగ్గు ఉంటే కవిత ఆరోపణలకు సమాధానం చెప్పాలని, వేల కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయో ప్రజలకు చెప్పిన తర్వాత నిరసనలు చేయాలని నిలదీశారు. అలాగే ప్రధాని మోడీ గడిచిన 12 ఏళ్లలో తెలంగాణకు ఒక్క ప్రాజెక్టు గాని, రూ. 1000 కోట్ల నిధులు గాని ఇచ్చారా అని ప్రశ్నిస్తూ, తెలంగాణలో అధికారంలోకి వచ్చేంత సీన్ బీజేపీకి లేదని స్పష్టం చేశారు. సాగునీటి హామీ ఽ కార్యకర్తలకు అండ: లింగాల ఘన్‌పూర్ మండలంలోని ప్రతి గ్రామానికి రెండు పంటలకు సాగునీరు అందిస్తానని హామీ ఇచ్చారు. పాత, కొత్త బేధాలు పక్కనబెట్టి పార్టీ కోసం, ప్రజల కోసం పనిచేసే వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల, గ్రామ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల బాధ్యులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

**– పవర్ దినపత్రిక డిస్ట్రిక్ట్ స్టాఫ్ రిపోర్టర్, ఇర్సడ్ల వంశీకృష్ణ**

# స్టేషన్‌ఘన్‌పూర్ కాంగ్రెస్‌కు కంచుకోట

### ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి




**(రఘునాథపల్లి -- పవర్):** అధికారం కోల్పోయామని బిఆర్ఎస్, అధికారంలోకి రావాలని బీజేపీ పార్టీలు కాంగ్రెస్ ప్రభుత్వంపై అబద్ధపు, తప్పుడు ఆరోపణలతో విష ప్రచారం చేస్తున్నాయని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మండిపడ్డారు. రఘునాథపల్లి మండల కేంద్రంలోని ఖిలాషాపూర్ రోడ్డులో గల కేఎస్ఎన్ గార్డెన్స్‌లో నిర్వహించిన రఘునాథపల్లి మండల, గ్రామ నూతన కమిటీల పరిచయ కార్యక్రమానికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఘనంగా నివాళు లర్పించారు. రైతులు, పేద ప్రజల సంక్షేమానికి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను ఆయన గుర్తు చేశారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గాన్ని కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా మార్చేందుకు నాయకులు, కార్యకర్తలంతా సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేయడమే మన లక్ష్యమని పేర్కొన్నారు. కొత్తగా ఎంపికైన మండల, గ్రామ పార్టీ అధ్యక్షులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, కొత్త పాత అనే తేడా లేకుండా అందరినీ కలుపుకొని పోవాలన్నారు. రాబోయే రోజుల్లో ఏ ఎన్నికలు వచ్చినా నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండానే ఎగరాలని ఆకాంక్షించారు. ప్రజలలో ఉంటూ పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికే ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను బిఆర్ఎస్, బీజేపీలు ఓర్వలేకపోతున్నాయని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై వారు చేసే దాడిని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. నిరసనల పేరుతో వచ్చే బిఆర్ఎస్ నాయకులను ఎందుకు నిరసనలు చేస్తున్నారో ప్రజలు నిలదీయాలన్నారు. బీజేపీ కులతత్వ, మతతత్వ రాజకీయాలతో ప్రజల మధ్య చిచ్చు పెడుతోందని దుయ్యబట్టారు. ప్రధాని మోడీ తెలంగాణపై సవతి ప్రేమ చూపుతూ అభివృద్ధికి అడ్డంకులు సృష్టిస్తున్నారని, తెలంగాణ అభివృద్ధి చెందడం బీజేపీకి ఇష్టం లేదని ఆరోపించారు.

**– పవర్ దినపత్రిక డిస్ట్రిక్ట్ స్టాఫ్ రిపోర్టర్, ఇర్సడ్ల వంశీకృష్ణ**

## ఘనంగా వైఎస్సార్ వర్ధంతి: నివాళు లర్పించిన డిసిసి అధ్యక్షుడు వెంకట్రామ్ రెడ్డి, ఎమ్మెల్యే నాగరాజు

**(హనుమకొండ -- పవర్):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి 17వ వర్ధంతిని పురస్కరించుకుని హన్మకొండలోని డిసిసి కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ నివాళి కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాస్ గౌడ్, భత్తిని శ్రీనివాస్ రావు, వరంగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి ప్రియాంక, ఐవైసీ జాతీయ కార్యదర్శి గొట్టిముక్కుల సాగరిక, డిసిసి మీడియా కమిటీ చైర్మన్ మార్కు విజయ్ కుమార్ గౌడ్, డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ పాల్గొన్నారు. వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఆయన చేసిన ప్రజాసేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్పొరేషన్ల చైర్మన్లు, పిసిసి, డిసిసి కమిటీ సభ్యులు, మండల, పట్టణ, డివిజన్ కాంగ్రెస్ కమిటీల ప్రస్తుత, మాజీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

**– పవర్ దినపత్రిక డిస్ట్రిక్ట్ స్టాఫ్ రిపోర్టర్, ఇర్సడ్ల వంశీకృష్ణ**



# అక్రమాలను సహించేది లేదు

- వరంగల్‌లో శాంతిభద్రతలే మొదటి ప్రాధాన్యత
- **వరంగల్ సీపీ ఎన్.శ్వేత**
- వరంగల్ పోలీసింగ్‌కు ప్రత్యేక గుర్తింపు
- నేరాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు..
- శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు..
- అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం..

వరంగల్ పోలీసింగ్ : సీపీ శ్వేతారెడ్డి

- రౌడీయిజం, గంజాయిపై ఉక్కుపాదం..
- 'సంఘమిత్ర'లతో గ్రామీణ ప్రాంతాల్లో నిఘా
- డిజిటల్ మీడియా ప్రతినిధులతో ముఖాముఖిలో వరంగల్ పోలీసు కమిషనర్ వెల్లడి

(వరంగల్ -- పవర్):
"పోలీస్ అధికారిగా నాకు పేరు, ప్రచారం రావాలనే ఆలోచన లేదు. నేను చేసే పనికి ఫలితం కనిపించాలి. ప్రజలకు భద్రత ఉందనే నమ్మకం కలగాలి. నేరస్తులకు చట్టం పట్ల భయం ఉండాలి. అదే నా పోలీసింగ్ నిర్వచనం" అని వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేతారెడ్డి స్పష్టం చేశారు. నగర, గ్రామీణ ప్రాంతాల ప్రత్యేకతలను సమన్వయం చేసుకుంటూ వరంగల్ పోలీసింగ్‌కు ప్రత్యేక విధానాన్ని రూపొందిస్తున్నానని చెప్పారు. గంజాయి, రౌడీయిజం, అంతర్జాల నేరాలు, వాహనాల రాకపోకలు, భూ వివాదాలు వంటి అంశాలతో పాటు సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, శాఖల మధ్య సమన్వయం, ప్రజల భాగస్వామ్యానికీ ప్రాధాన్యం ఇస్తున్నట్లు వెల్లడించారు. డిజిటల్ మీడియా ప్రతినిధులు నిర్వహించిన చిట్‌చాట్‌లో వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో అమలు చేస్తున్న పోలీస్ విధానాలపై సీపీ వివరంగా మాట్లాడారు.



## గంజాయిపై ఉక్కుపాదం.. 'సంఘమిత్ర'లతో సమరమే!

"గంజాయి విషయంలో మేము చాలా తీవ్రంగా పనిచేస్తున్నాం. ఇది కేవలం పోలీసుల సమస్యగా చూడను. ఒక యువకుడు మత్తుకు బానిస అయితే దాని ప్రభావం ఒక్క వ్యక్తిపైనే కాదు.. మొత్తం కుటుంబంపైన, సమాజంపైన పడుతుంది. అందుకే నగరంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోనూ గంజాయి వినియోగం, సరఫరాపై ప్రత్యేక నిఘా పెట్టాం. పదేపదే గంజాయి కేసుల్లో పట్టుబడుతున్న వారి కదలికలను నిశితంగా గమనిస్తున్నాం. అవసరమైన చోట రౌడీషీట్లు కూడా ఓపెన్ చేస్తున్నాం. అయితే పోలీసులు ఎంత పనిచేసినా ప్రజల సహకారం లేకుండా గంజాయి సరఫరాను పూర్తిగా అరికట్టడం కష్టం. అందుకే మహిళా సంఘాలను 'సంఘమిత్రలు'గా భాగస్వాములను చేస్తున్నాం. ప్రతి గ్రామంలో మహిళా సంఘాలు ఉండటంతో క్షేత్రస్థాయిలో సమాచారం సేకరించడంతో పాటు యువతను మత్తు నుంచి దూరంగా ఉంచే అవగాహన పెంచవచ్చు. గంజాయి సరఫరా చేసే వ్యక్తులు, ప్రాంతాలు, వాహనాలపై పక్కా సమాచారం ఇస్తే వెంటనే చర్యలు తీసుకుంటాం. సమాచారం ఇచ్చేవారి వివరాలు గోప్యంగా ఉంచుతాం.

## రౌడీయిజానికి నో ఛాన్స్.. నేర చరిత్రపై నిఘా

వరంగల్‌లో రౌడీయిజానికి ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వం. నేర చరిత్ర ఉన్న వ్యక్తులు మళ్లీ అదే మార్గంలోకి వెళ్లకుండా వారి కదలికలపై నిరంతరం నిఘా ఉంటుంది. అవసరమైన చోట చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. రౌడీయిజం అనేది కేవలం ఒక వ్యక్తి చేసే నేరం కాదు.. దాని ప్రభావం చుట్టుపక్కల ప్రజలపై పడుతుంది. ఒక ప్రాంతంలో కొందరు వ్యక్తులు భయాందోళనలు సృష్టిస్తే సాధారణ ప్రజలు స్వేచ్ఛగా జీవించే పరిస్థితి ఉండదు. అలాంటి వాతావరణాన్ని సహించేది లేదు. నేరం చేసిన తర్వాత చర్య తీసుకోవడం ఒక విధానం అయితే.. నేరం పునరావృతం కాకుండా ముందుగానే గుర్తించడం మరో ముఖ్యమైన విధానం. నేను రెండింటికీ సమాన ప్రాధాన్యం ఇస్తాను. నేర చరిత్ర ఉన్న వ్యక్తులపై నిఘా, గస్తీ, స్థానిక సమాచారం సేకరణను బలోపేతం చేస్తాం. చట్టాన్ని అతిక్రమిస్తే ఎంత ప్రభావం ఉన్న వ్యక్తి అయినా నిబంధనల ప్రకారమే వ్యవహరిస్తాం" అని సీపీ స్పష్టం చేశారు.

## మిల్స్ కాలనీపై ప్రత్యేక దృష్టి.. నేరాల నియంత్రణ ముఖ్యం

"ప్రతి పోలీస్ స్టేషన్‌కు ఒకే విధమైన సమస్యలు ఉండవు. ఏ ప్రాంతంలో ఎలాంటి నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయో ముందుగా తెలుసుకోవాలి. మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాల కేసులు ఎక్కువగా నమోదవుతున్న నేపథ్యంలో అక్కడ ప్రత్యేకంగా దృష్టి పెట్టాం. అదనపు అధికారిని నియమించి నేరాల నియంత్రణ, గస్తీ, నిఘాను మరింత బలోపేతం చేస్తున్నాం. నాకు పోలీసింగ్ అంటే కేవలం కేసులు నమోదు చేయడం కాదు.. కేసులు ఎందుకు జరుగుతున్నాయో తెలుసుకోవడం, వాటిని ముందుగానే నియంత్రించే వ్యవస్థను ఏర్పాటు చేయడం. మిల్స్ కాలనీతో పాటు మట్వాడా, ఇంతేజార్‌గంజ్ ప్రాంతాల్లో నేరాల కేసులు ఎక్కువగా ఉంటే.. కాకతీయ విశ్వవిద్యాలయం, హసన్‌పర్తి ప్రాంతాల్లో భూ వివాదాలకు సంబంధించిన కేసులు అధికంగా ఉన్నాయి. అందుకే సమస్య ఉన్న చోటుకు తగ్గట్టుగా పోలీసింగ్ ఉండాలి. ప్రతి స్టేషన్‌కు ఒకే సూత్రం కాకుండా స్థానిక పరిస్థితులకు అనుగుణంగా వ్యూహం రూపొందిస్తున్నాం" అని సీపీ వివరించారు.

## అంతర్జాల నేరాల్లో బాధితుడికి న్యాయం.. దర్యాప్తే కీలకం

అంతర్జాల నేరాలు ప్రస్తుతం ప్రతి ప్రాంతానికీ సవాలుగా మారాయి. వరంగల్ కమిషనరేట్‌లోనూ ఈ నేరాల సంఖ్య ఎక్కువగానే ఉంది. ఒక వ్యక్తి అంతర్జాల మోసానికి గురైనప్పుడు డబ్బు పోవడంతో పాటు మానసికంగా కూడా తీవ్రంగా ఇబ్బంది పడతారు. అందుకే బాధితుడికి న్యాయం జరిగేలా కేసును పద్ధతిగా దర్యాప్తు చేయడంపై దృష్టి పెడుతున్నాం. ఈ నేరాల్లో సమయం చాలా కీలకం. కేసు నమోదైన తర్వాత దర్యాప్తును వేగంగా ముందుకు తీసుకెళ్లాలి. ఆధారాలను సేకరించడం, నేరానికి సంబంధించిన లంకెలను గుర్తించడం వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ అవసరం. పోలీసింగ్‌లో సాంకేతికత పెరుగుతున్న కొద్దీ నేరాల స్వభావం కూడా మారుతోంది. అందుకు అనుగుణంగా మన దర్యాప్తు విధానం కూడా మారాలి. అంతర్జాల నేరాల విషయంలో ప్రజల్లో అవగాహన పెంచడంతో పాటు నేరం జరిగినప్పుడు వెంటనే పోలీసులను సంప్రదించేలా చైతన్యం కల్పించాలి.

## స్టేషన్ వారీగా నేరాల విశ్లేషణ

వరంగల్ కమిషనరేట్ మొత్తం ఒకే రకమైన ప్రాంతం కాదు. ప్రతి పోలీస్ స్టేషన్‌కు తనదైన నేరాల సరళి ఉంటుంది. అందుకే స్టేషన్ వారీగా నమోదవుతున్న కేసుల స్వభావాన్ని పరిశీలిస్తున్నాం. మిల్స్ కాలనీ, మట్వాడా, ఇంతేజార్‌గంజ్ ప్రాంతాల్లో నేరాల కేసులు ఎక్కువగా ఉంటే.. కాకతీయ విశ్వవిద్యాలయం, హసన్‌పర్తి ప్రాంతాల్లో భూ వివాదాలు అధికంగా ఉన్నాయి. ఈ సమాచారాన్ని కేవలం గణాంకాలుగా చూడటం లేదు. ఆ గణాంకాల వెనుక ఉన్న కారణాలను గుర్తించాలి. ఏ ప్రాంతంలో ఏ సమయంలో ఎలాంటి నేరాలు జరుగుతున్నాయి? ఎలాంటి వ్యక్తులు ఎక్కువగా నేరాలకు పాల్పడుతున్నారు? వంటి అంశాలను పరిశీలించి నివారణ చర్యలు చేపడుతున్నాం. ఇది నేరాల విశ్లేషణ ద్వారా మరింత స్పష్టమవుతుంది. నా దృష్టిలో మంచి పోలీసింగ్ అంటే నేరం జరిగిన తర్వాత స్పందించడం మాత్రమే కాదు.. నేరం జరిగే అవకాశాలను ముందుగానే గుర్తించి అడ్డుకోవడం. అందుకే సమాచారం ఆధారిత పోలీసింగ్‌కు ప్రాధాన్యం ఇస్తున్నాం.

## వాహనాల రాకపోకల క్రమబద్ధీకరణ.. అవసరమైన చోట నిర్ణయం

వరంగల్ నగరంలో వాహనాల రాకపోకల సమస్యను ఒక్కరోజులో పరిష్కరించలేం. ఇది నిరంతరం కొనసాగుతున్న అంశం. అయితే సమస్య ఉన్న ప్రాంతాన్ని గుర్తించి అవసరమైన నిర్ణయాలు తీసుకోవాలి. యూ-టర్న్లు, ఉచిత ఎడమ మలుపులు, రహదారి భద్రత వంటి అంశాలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాం. కరుణాపురంలో దుకాణానికి పెద్ద అనుమతి గది ఉండటంతో రాకపోకల నిలిచిపోవడం, ప్రమాదాలు జరుగుతున్నాయి. దీనిపై అబకారీ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుని మూడు యూ-టర్న్లను మూసివేశాం. దాని ఫలితంగా ప్రస్తుతం రాకపోకలు సాఫీగా సాగుతున్నాయి. "నాకు ఒక విషయం స్పష్టంగా ఉంది.. వాహనాల రాకపోకల విషయంలో పోలీసులు మాత్రమే పనిచేస్తే సరిపోదు. వాహనదారులు నిబంధనలు పాటించాలి. ప్రజలు కూడా సహకరించాలి. రహదారి భద్రత అనేది అందరి బాధ్యత. ఎక్కడ సమస్య ఉంటే అక్కడి పరిస్థితిని అధ్యయనం చేసి దశలవారీగా పరిష్కరించుకుంటూ వెళ్తాం" అని చెప్పారు.

## ప్రజల భద్రతే మొదటి లక్ష్యం.. శాఖలతో కలిసి ముందుకు

"నా పోలీసింగ్‌లో ప్రజల భద్రతకు మొదటి ప్రాధాన్యం. రాకపోకల సమస్యలు, ఉచిత ఎడమ మలుపులు, నడకదారుల ఆక్రమణలు వంటి సమస్యలను ఒక్కసారిగా పరిష్కరించలేకపోయినా విడతల వారీగా ముందుకు వెళ్తాం. పోలీసు శాఖ ఒక్కటే అన్ని సమస్యలను పరిష్కరించలేదు. కొన్ని సమస్యలకు పురపాలక సంఘం సహకారం అవసరం.. మరికొన్నింటికి అబకారీ, రెవెన్యూ శాఖల సమన్వయం అవసరం. ఇప్పటికే పురపాలక అధికారులతో సమావేశం నిర్వహించాం. శాఖల మధ్య సమన్వయం లేకపోతే ఒక శాఖ తీసుకున్న నిర్ణయం మరో సమస్యకు దారితీయవచ్చు. అందుకే అందరినీ కలుపుకొని పనిచేయాలి. అదే సమయంలో ప్రజల భాగస్వామ్యం కూడా చాలా ముఖ్యం. అధికారులు తమ వంతు బాధ్యత నిర్వర్తించినా ప్రజలు సహకరించకపోతే శాశ్వత పరిష్కారం సాధ్యం కాదు. పోలీసింగ్ అంటే పోలీస్ స్టేషన్ గోడల మధ్య జరిగే వ్యవహారం కాదు.. ప్రజలతో కలిసి నడిచే వ్యవస్థ. ఆ దిశగానే నా పని తీరు ఉంటుంది" అని తెలిపారు.

## భూ వివాదాల్లో ప్రామాణిక నియమావళే ప్రామాణికం

భూ వివాదాలు చాలా సున్నితమైన అంశాలు. ఇలాంటి సమస్యల్లో పోలీసులు, రెవెన్యూ అధికారులు ఎవరి పరిధిలో వారు నిబంధనల ప్రకారం వ్యవహరించాలి. ప్రభుత్వం, పోలీసు శాఖ రూపొందించిన ప్రత్యేక ప్రామాణిక నియమావళి (ఎస్.ఓ.పి)నే ప్రామాణికంగా తీసుకోవాలని అధికారులకు స్పష్టంగా చెబుతున్నాను. ఎవరైనా ఏకపక్షంగా జోక్యం చేసుకుంటే సమస్య మరింత జటిలమవుతుంది. అందుకే ప్రామాణిక నియమావళి ప్రకారం ముందుకు వెళ్లడం ముఖ్యం. నేను కూడా అదే విధానాన్ని పాటిస్తాను. చట్టం ఇచ్చిన పరిధిలోనే పోలీసింగ్ ఉంటుంది. ఎవరికి అనుకూలంగా, ఎవరికి వ్యతిరేకంగా పనిచేయడం నా విధానం కాదు. ఆధారాలు, నిబంధనలు, చట్టపరమైన ప్రక్రియ ఆధారంగానే నిర్ణయాలు ఉంటాయి. భూ వివాదాల్లో పారదర్శకత ఉంటేనే ప్రజలకు పోలీసు వ్యవస్థపై నమ్మకం పెరుగుతుంది. నిబంధనలు అతిక్రమించే వారిపై చర్యలు తప్పవు.

## నిఘా నేత్రాలపై దృష్టి.. ప్రతి ప్రాంతం మరింత సురక్షితంగా

నేర నియంత్రణలో నిఘా నేత్రాలు (సీసీ కెమెరాలు) చాలా కీలకంగా మారాయి. ఒక నేరం జరిగిన తర్వాత నిందితుడిని గుర్తించడంలోనే కాదు.. నేరం ఎలా జరిగింది అనే విషయాన్ని తెలుసుకోవడంలోనూ కెమెరాలు ఉపయోగపడతాయి. అందుకే నగరంలోని కాలనీలు, ముఖ్యమైన ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన నిఘా నేత్రాల పనితీరుపై ప్రత్యేక దృష్టి పెట్టాం. కెమెరాలు ఏర్పాటు చేసి వదిలేయడం కాదు.. అవి పనిచేస్తున్నాయా? నిర్వహణ సక్రమంగా జరుగుతోందా? అనే విషయాలను నిరంతరం పరిశీలించాలి. సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు కెమెరాల నిర్వహణ, పనితీరుపై బాధ్యత అప్పగించాం. అవసరమైన చోట కాలనీ సమావేశాలు నిర్వహించి ప్రజలకు కూడా బాధ్యతను వివరించాలి. పోలీసులకు ప్రతి చోట కళ్లుండవు. కానీ సమర్థంగా పనిచేసే నిఘా నేత్రాల వ్యవస్థ పోలీసింగ్‌కు అదనపు కళ్లలా పనిచేస్తుంది. అందుకే దీనిని మరింత బలోపేతం చేయాలన్నది నా ఉద్దేశం.

## 'సంఘమిత్ర'లతో గ్రామస్థాయిలో గంజాయిపై నిఘా

గంజాయి నియంత్రణలో మహిళా సంఘాల భాగస్వామ్యం నాకు చాలా ముఖ్యమైన అంశం. ప్రతి గ్రామంలో మహిళా సంఘాలు అందుబాటులో ఉంటాయి. వారికి తమ ప్రాంతంలోని కుటుంబాలు, యువత, సామాజిక పరిస్థితులపై సహజంగానే అవగాహన ఉంటుంది. అందుకే వారిని కేవలం అవగాహన కార్యక్రమాలకు పరిమితం చేయకుండా 'సంఘమిత్రలు'గా భాగస్వామ్యం చేస్తున్నాం. గంజాయి వినియోగం ఎక్కడ పెరుగుతోంది? ఎవరైనా యువతను మత్తు పదార్థాల వైపు తీసుకెళ్తున్నారా? వంటి విషయాలపై గ్రామస్థాయిలో అవగాహన పెంచాలి. తాజాగా జనగామలో మహిళా సంఘాలతో సమావేశం నిర్వహించి ఈ అంశాలపై వివరించాం. తల్లులుగా మత్తు పదార్థాల ప్రభావాన్ని వారు బాగా అర్థం చేసుకోగలరు. పోలీసులకు చేరని సమాచారం కూడా కొన్నిసార్లు సమాజంలోనే ఉంటుంది. అలాంటి సమాచారాన్ని బాధ్యతాయుతంగా పోలీసులకు చేరేలా వ్యవస్థను రూపొందించడమే మా ఉద్దేశం. ప్రజలను పోలీసింగ్‌లో భాగస్వాములను చేస్తేనే గంజాయిపై పోరాటం మరింత బలపడుతుంది.

## సాంకేతికతే కొత్త ఆయుధం.. కృత్రిమ మేధస్సుపై దృష్టి

కాలం మారుతున్న కొద్దీ పోలీసింగ్ కూడా మారాలి. నేరస్తులు సాంకేతికతను ఉపయోగిస్తున్నప్పుడు పోలీసులు కూడా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలి. పరిపాలన, పోలీసింగ్‌ను మరింత పటిష్టం చేసేందుకు కృత్రిమ మేధస్సు (ఎ.ఐ) వంటి సాంకేతికతను వినియోగించుకునేందుకు మేము సిద్ధంగా ఉన్నాం. రాష్ట్ర స్థాయిలో తీసుకునే నిర్ణయాలకు అనుగుణంగా కృత్రిమ మేధస్సును సమర్థంగా ఉపయోగించుకుని ప్రజలకు మరింత విస్తృతమైన సేవలు అందించే అవకాశాలను పరిశీలిస్తాం. ఇప్పటికే సమాచార వ్యవస్థ ద్వారా ఫిర్యాదులు స్వీకరిస్తున్నాం. ప్రజలు పోలీస్ స్టేషన్‌కు రావాల్సిన అవసరం లేకుండా అందుబాటులో ఉన్న సాంకేతిక మార్గాలను ఉపయోగించుకోవడం భవిష్యత్తులో మరింత పెరగాలి. అయితే టెక్నాలజీ ఎంత వచ్చినా మానవీయ కోణాన్ని మర్చిపోకూడదు. ప్రజల సమస్యను వినడం, వారికి భరోసా ఇవ్వడం పోలీసింగ్‌లో ఎప్పటికీ ముఖ్యమే. సాంకేతికత మన పనిని వేగవంతం చేయాలి.. ప్రజలతో మన అనుబంధాన్ని తగ్గించకూడదు.

## వరంగల్ పోలీసింగ్ వేరు.. నగర, గ్రామీణ ప్రాంతాల సమన్వయమే కీలకం

వరంగల్ ప్రాంతంలో నేను తొలిసారిగా పూర్తిస్థాయిలో విధులు నిర్వహిస్తున్నాను. గతంలో ఒకసారి వచ్చి 15 రోజులు విధి నిర్వహణ చేశాను. వరంగల్‌కు చారిత్రక ప్రాధాన్యం ఉంది. హైదరాబాద్ తర్వాత రాష్ట్రంలో ప్రధాన నగరంగా ఎదిగిన ఈ ప్రాంతంలో నగర, గ్రామీణ రెండు రకాల పరిస్థితులు ఉన్నాయి. అందుకే ఇక్కడి పోలీసింగ్ కూడా ప్రత్యేకంగా ఉండాలి. హైదరాబాద్ పూర్తిగా నగర ప్రాంతం. అక్కడి సమస్యలు, ఇక్కడి సమస్యలు ఒకేలా ఉండవు. నగరంలో రాకపోకలు, అంతర్జాల నేరాలు, పట్టణ నేరాలు ఒకవైపు ఉంటే.. గ్రామీణ ప్రాంతాల్లో భూ వివాదాలు, గంజాయి సరఫరా వంటి సమస్యలు మరోవైపు ఉంటాయి. ఈ రెండు ప్రాంతాల అవసరాలను సమన్వయం చేస్తూ పనిచేయడమే నా ముందున్న ప్రధాన సవాలు. వరంగల్ పోలీసింగ్‌కు ఒక ప్రత్యేకమైన విధానాన్ని తీసుకురావాలన్నది నా ఆలోచన. సమస్య వచ్చినప్పుడు స్పందించడం మాత్రమే కాకుండా.. సమస్య ఎక్కడి నుంచి మొదలవుతుందో గుర్తించి ముందుగానే నియంత్రించే పోలీసింగ్ ఉండాలి.

## ప్రచారం కోసం కాదు.. ఫలితం కోసం

"పోలీస్ అధికారిగా నాకు ప్రచారం రావాలి.. పేరు రావాలి అనే ఉద్దేశం లేదు. నేను చేసే పని ప్రజలకు కనిపించాలి. ఒక ప్రాంతంలో నేరాలు తగ్గితే అదే నాకు ఫలితం. ఒక బాధితుడికి న్యాయం జరిగితే అదే నాకు సంతృప్తి. ఒక కుటుంబం భయపడకుండా బయటకు వెళ్లగలిగితే అదే మంచి పోలీసింగ్‌కు గుర్తింపు. నాకు చట్టంపై పూర్తి నమ్మకం ఉంది. చట్టాన్ని నమ్మి, దాని ప్రకారమే విధులు నిర్వర్తిస్తాను. అదే సమయంలో శిక్ష పడే వరకు వేచి చూసే ఓపిక కూడా ఉండాలి. ప్రతి కేసులోనూ వెంటనే ఫలితం రావాలని కాదు.. కానీ దర్యాప్తు సరైన దిశలో సాగాలి. పోలీసింగ్ ప్రభావవంతంగా ఉండటమే కాదు.. దాని ఫలితం ప్రజలకు అనుభూతి కావాలి. నేరస్తులకు చట్టం ఉందనే భయం, సాధారణ ప్రజలకు పోలీసులు ఉన్నారనే భరోసా కలిగించడమే పోలీసుల పని తీరుకు అసలు కొలమానం. వరంగల్‌లో పోలీసింగ్ అంటే ప్రజలకు భరోసా.. నేరస్తులకు చట్టంపై భయం ఉండేలా చేయడమే నా లక్ష్యం" అని సీపీ శ్వేతారెడ్డి స్పష్టం చేశారు.

- పవర్ దినపత్రిక డిస్ట్రిక్ట్ స్టాఫ్ రిపోర్టర్, ఇర్సడ్ల వంశీకృష్ణ



# ఆస్పత్రిలో మమితా బైజు..

**ఆస్ట్రేలియా పర్యటన రద్దు**



మలయాళ నటి మమితా బైజు ఆస్పత్రిలో చేరినట్లు సమాచారం. ప్రస్తుతం వైద్యుల సూచనల మేరకు ఆమె విశ్రాంతి తీసుకుంటున్నట్లు సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. దీంతో ఆమె ఆస్ట్రేలియా పర్యటన రద్దు కావడంతో పాటు, మెల్‌బోర్న్‌లో జరగాల్సిన ఓనం వేడుకలు కూడా వాయిదా పడింది. మెల్‌బోర్న్‌లో నిర్వహించనున్న ఓనం వేడుకలకు మమితా బైజు ముఖ్య అతిథిగా హాజరు కావాల్సి ఉంది. ఇందుకోసం ఆమె ఆస్ట్రేలియా వెళ్లాల్సి ఉండగా.. ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో పర్యటనను రద్దు చేసుకున్నట్లు సమాచారం. దీంతో ఆమె పాల్గొనాల్సిన ఓనం వేడుకను నిర్వాహకులు వాయిదా వేసింది. ఇటీవల 'విశ్వనాథ్ అండ్ సన్స్' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన మమితా బైజు మంచి విజయాన్ని అందుకున్నారు. ఆమె ఆస్పత్రిలో చేరిన విషయం తెలియడంతో అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే ఆమెకు ఎదురైన అనారోగ్య సమస్య, చికిత్సకు సంబంధించిన పూర్తి వివరాలపై ఇప్పటివరకు అధికారిక సమాచారం వెలువడలేదు. మమితా త్వరగా కోలుకోవాలని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు. ఆమె ఆరోగ్యం మెరుగుపడిన తర్వాత ఓనం వేడుకకు కొత్త తేదీని నిర్వాహకులు ప్రకటించే అవకాశం ఉంది.




# యాక్షన్ క్వీన్‌గా రష్మిక

## నవంబర్ 27న 'మైసా'..

నటి రష్మిక మందన్న నటిస్తున్న 'మైసా' నవంబర్ 27న థియేటర్లలో విడుదల కానుంది. రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తూ విడుదల చేసిన పోస్టర్‌లో రష్మిక చేతిలో ఈటె పట్టుకుని, రక్తంతో కూడిన రఫ్ లుక్‌లో కనిపించడం ఆసక్తి రేపుతోంది. ఇప్పటివరకు విడుదలైన గ్లింప్స్ కూడా ఇదే యాక్షన్ టోన్‌లో ఉన్నాయి. అయితే సినిమా షూటింగ్ ఇంకా పూర్తికావాల్సి ఉంది. షూటింగ్ సమయంలో హిప్ వద్ద గాయపడిన రష్మిక కొంతకాలం విశ్రాంతి తీసుకుంది. ప్రస్తుతం కోలుకుంటున్న ఆమె త్వరలోనే తిరిగి సెట్స్‌లోకి రానుంది. ఆమె వచ్చిన తర్వాత మిగిలిన షూటింగ్ షెడ్యూల్‌ను పూర్తి చేయనున్నారు. 'మైసా'లో రష్మిక గోండ్ తెగకు చెందిన యువతిగా కనిపించనుంది. ఈ పాత్ర కోసం బ్యాంకాక్‌లో యాక్షన్ ట్రైనింగ్ తీసుకున్న ఆమె.. కేరళ షెడ్యూల్‌లో పలు స్టంట్స్ చేసింది. నీటిలో చిత్రీకరించిన క్లిష్టమైన యాక్షన్ సీక్వెన్స్‌ను ఇప్పటికే పూర్తి చేసినట్లు తెలుస్తోంది. తన గత కమర్షియల్ సినిమాలతో పోలిస్తే 'మైసా' కోసం రష్మిక మరింత కష్టపడుతున్నట్లు సమాచారం. గాయం నుంచి పూర్తిగా కోలుకున్న తర్వాత మిగిలిన యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరించేందుకు చిత్రబృందం తగిన సమయం తీసుకుంటోంది. ఇక విజయ్ దేవరకొండతో రష్మిక నటించిన 'రణబాలి' అక్టోబర్ 16న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఆ సినిమా విడుదలైన 42 రోజుల తర్వాత 'మైసా' థియేటర్లలోకి రానుంది.

# తడి జుట్టు.. స్టైలిష్ పోజులు..

**క్యాజువల్ లుక్‌లో కట్టిపడేసిన శ్రద్ధా**



టాలీవుడ్ నుంచి బాలీవుడ్ వరకు తన నటన, గ్లామర్‌తో ఆకట్టుకుంటున్న నటి శ్రద్ధా దాస్ తాజాగా సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫొటోలతో సందడి చేస్తోంది. ఎలాంటి ఆర్భాటం లేకుండా ఇండోర్ సెటప్‌లో ఆమె ఇచ్చిన పోజులు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. కాన్ఫిడెంట్ లుక్‌తో ఉన్న ఈ ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. సింపుల్ వైట్ టాప్, బ్లూ డెనిమ్ జీన్స్ ధరించి సోఫాపై కూర్చుని శ్రద్ధా దాస్ ఇచ్చిన పోజులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సాధారణ దుస్తుల్లోనూ ఆమె స్టైలిష్‌గా కనిపించడంతో అభిమానులు ఫిదా అవుతున్నారు. తడి జుట్టుతో కెమెరా వైపు చూస్తూ ఇచ్చిన ఎక్స్‌ప్రెషన్స్ ఫొటోలకు మరింత ఆకర్షణను తెచ్చాయి. సహజమైన ఇండోర్ లైటింగ్‌లో తీసిన ఈ ఫొటోలను శ్రద్ధా దాస్ సోషల్ మీడియాలో పంచుకుంది. వాటిపై అభిమానులు 'లవ్లీ', 'సూపర్', 'నైస్ లుక్' అంటూ కామెంట్లు చేస్తున్నారు. ప్రస్తుతం ఈ ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి.

# కయాదు లోహర్ ట్రెడిషనల్ ట్రీట్

హీరోయిన్లు సినిమాల ప్రమోషన్స్‌కు సోషల్ మీడియాను విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. ఇంటర్వ్యూలతో పాటు గ్లామర్ ఫొటోలను షేర్ చేస్తూ సినిమాలపై అంచనాలు పెంచుతున్నారు. ఈ జాబితాలో కయాదు లోహర్ కూడా చేరింది. గత కొన్ని రోజులుగా వరుస గ్లామర్ ఫొటోలను ఇన్‌స్టాగ్రామలో షేర్ చేస్తున్న ఆమె.. తాజాగా సంప్రదాయ లంగా వోణీలో మెరిసి అభిమానులను ఆకట్టుకుంది. గోల్డెన్ కలర్ లంగా వోణీలో కయాదు మరింత అందంగా కనిపించింది. జడ అల్లుకుని, రిబ్బన్ కట్టుకుని సంప్రదాయ లుక్‌లో మెరిసిన ఆమె ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. 'ది ప్యారడైజ్' సినిమా ప్రమోషన్స్‌లో భాగంగానే ఈ లుక్‌లో కనిపించిందంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. నాని హీరోగా, శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'ది ప్యారడైజ్'. గతంలో వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన 'దసరా' మంచి విజయాన్ని సాధించడంతో ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే విడుదలైన పలు అప్‌డేట్స్, పాటలు సోషల్ మీడియాలో మంచి స్పందనను అందుకుంటున్నాయి. ఈ చిత్రంలో కయాదు లోహర్ కథానాయికగా నటిస్తోంది.

Kayadu Lohar





- సినిమా డెస్క్, ఆంధ్రప్రభ

# బాబా జీవితంలో ఆమె కథ

## రాంబేటిగా మారిన పూర్ణిమా

ఆధ్యాత్మిక గురువు నీమ్ కరోలి బాబా జీవితాన్ని ఆధారంగా చేసుకుని తెరకెక్కిన హిందీ డ్రామా 'హనుమాన్ అన్ష్' ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. హనుమంతుడిపై ఆయనకున్న అచంచల భక్తి నేపథ్యంలో విశాల్ చతుర్వేది ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. శోభినావ్ సత్యా, చందన్ ఆనంద్, పూర్ణిమా తివారీ తదితరులు కీలక పాత్రలు పోషించారు. తక్కువ బడ్జెట్‌తో రూపొందిన ఈ చిత్రం మంచి వసూళ్లు సాధించినట్లు చిత్ర బృందం పేర్కొంది.కథ, నటీనటుల నటనతో పాటు పూర్ణిమా తివారీ పోషించిన రాంబేటి శర్మ పాత్రపై కూడా చర్చ జరుగుతోంది. నీమ్ కరోలి బాబా భార్యగా ఆమె కనిపించారు. ఆయన ఆధ్యాత్మిక ప్రయాణం ప్రారంభమైన సమయంలో భార్యగా రాంబేటి ఎదుర్కొన్న పరిస్థితులను సినిమాలో కీలకంగా చూపించినట్లు తెలుస్తోంది.సాధారణంగా సోషల్ మీడియాలో మోడ్రన్, గ్లామరస్ లుక్స్‌లో కనిపించే పూర్ణిమా.. ఈ సినిమాలో మాత్రం పూర్తిగా భిన్నమైన అవతారంలో కనిపించారు. సంప్రదాయ దుస్తులు, సహజమైన మేకప్, పాత్రకు తగిన హెయిర్‌స్టైల్‌తో ఆధ్యాత్మిక నేపథ్యానికి తగ్గట్టుగా లుక్ మార్చుకున్నారు. తెరపై ఆమెను వెంటనే గుర్తుపట్టడం కష్టంగా అనిపించేలా పాత్రలో ఒదిగిపోయారు. రాంబేటి శర్మగా ఆమె నటనకు మంచి స్పందన లభిస్తోంది.